# సీఎం బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ ప్రారంభం

తిరుమలగిరి, అక్టోబర్ 6 : రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సీఎం బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్‌ను మున్సిపల్ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి శుక్రవారం తిరుమలగిరి ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పౌష్టికాహార లోపాలు తొలగించడానికి 1 నుంచి 10వ తరగతి విద్యార్థులందరికీ ఉదయం బడికి రాగానే అల్పాహారాన్ని అందించడం గొప్ప విషయం అని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, తాసీల్దార్ రమణారెడ్డి, ఎంఈఓ శాంతయ్య, పీఏసీఎస్ చైర్మన్ పాలేపు చంద్రశేఖర్, నరోత్తమ్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



తిరుమలగిరి ప్రభుత్వ పాఠశాలలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్‌ను ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ రఘునందన్‌రెడ్డి

## ఉపాధి హామీ పని దినాలను పెంచాలి

- సీపీఐ మండల కార్యదర్శి ప్రభాకర్‌గౌడ్

నూతనకల్, అక్టోబర్ 6 : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పని దినాలను 100 నుంచి 200 రోజులకు పెంచాలని అలాగే కూలీలకు బీమా సౌకర్యం కల్పించాలని సీపీఐ మండల కార్యదర్శి తోట్ల ప్రభాకర్‌గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ఎన్‌ఎంఎంఎస్ విధానాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. పని ప్రదేశాల్లో వసతులు కల్పించాలని, రెండు సార్లు ఫొటోలు అప్‌లోడ్ చేసే నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ రద్దు చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు వీరమల్లు, రమణయ్య, సుధాకర్, నర్సింహులు, అవిలయ్య, చంద్రమౌళి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

- సర్పంచ్ సునీతావెంకన్న

నూతనకల్, అక్టోబర్ 6 : 0–5 సంవత్సరాల్లోపు పిల్లలు, గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కనకటి సునీతావెంకన్న అన్నారు. శుక్రవారం మండలంలోని మిర్యాల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మంజులత, అంగన్‌వాడీ టీచర్ మెంచు ఉపేంద్ర, అంగన్‌వాడీ ఆయాలు పాల్గొన్నారు.



మిర్యాల అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారితో అక్షరాభ్యాసం చేయిస్తున్న సర్పంచ్ సునీతావెంకన్న

## ఆత్మకూర్.ఎస్‌లో చోరీ

- బంగారం, నగదు అపహరణ

ఆత్మకూర్.ఎస్, అక్టోబర్ 6 : మండల కేంద్రంలో శుక్రవారం చోరీ జరిగింది. ఆత్మకూర్.ఎస్ గ్రామానికి చెందిన విసవరం వెంకట నరసింహారెడ్డి(తాళ్లల్ల) వ్యవసాయ పనుల కోసం ఉదయం బావి దగ్గరకు వెళ్లాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు వెనుక నుంచి తలుపు లేపి లోపలికి చొరబడ్డారు. ఇంట్లో ఉన్న బీరువా తెరిచి అందులోని రూ.50 వేలు, రెండు తులాల బంగారం ఇతర వస్తువులను అపహరించుకుపోయారు. మధ్యాహ్నం సమయంలో నరసింహారెడ్డి ఇంటికి వచ్చి చూడగా చోరీ విషయం వెలుగుచూసింది. వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి తన సిబ్బందితో సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్‌ఐ తెలిపారు.

# ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం

- రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మోత్కూరు, అక్టోబర్ 6 : ఆయిల్‌పామ్ సాగును రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, లాభదాయకమైన సాగును రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో కూరాకుల హరిప్రసాద్ తన వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ సాగును చేపట్టగా శుక్రవారం ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డితో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటారు. అనంతరం జరిగిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. సమైక్య పాలకుల పాలనలో తెలంగాణ రైతులకు ఆయిల్‌పామ్ సాగు ఏంటిదో తెలియని పరిస్థితి అన్నారు. స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వమే ఉచితంగా రైతులకు మొక్కలను అందించడంతో పాటు సాగును ప్రోత్సహించి, పంట ఉత్పత్తుల తరలింపు, మార్కెట్‌కు రవాణ సదుపాయం, ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించిందన్నారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ కంచర్ల రామకృష్టారెడ్డి ఆయిల్‌పామ్ సాగు, మార్కెట్ డిమాండ్, రవాణ సదుపాయం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రభుత్వ అదనపు సెక్రటరీ కె.విద్యాసాగర్, సమాచార హక్కు చట్టం మాజీ చీఫ్ వర్రె వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రీ మేఘారెడ్డి, జడ్పీటీసీ గోరుపల్లి శారదాసంతోశ్‌రెడ్డి, జిల్లా హార్టికల్చర్ అధికారి అన్నపూర్ణ, రైతు బంధు మండల కో ఆర్డినేటర్ కొండ సోంమల్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



తిరుమలగిరి జడ్పీహెచ్‌ఎస్‌లో మన ఊరు–మన బడి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

## అభివృద్ధిలో దత్తప్పగూడెం ఆదర్శం

తుంగతుర్తి నియోజకవర్గంలోనే దత్తప్పగూడెం అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు. అలాగే రూ.10 లక్షలతో నిర్మించనున్న గ్రామీణ ఉప పశు వైద్యశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామంలోని అంతర్గత వీధులన్నీ సీసీ రోడ్లుగా మార్చినట్లు తెలిపారు. ఇంకా మిగిలిపోయిన పనులు ప్రగతిలో ఉన్నట్లు చెప్పారు. ప్రజలు అభివృద్ధిలో భాగస్వాములై బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. ఎఫ్‌ఎస్‌సీఎస్ చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మేఘారెడ్డి, సర్పంచ్ ఎలుగు శోభాసోమయ్య, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రమేశ్, పశు వైద్యశాల సంచాలకులు కృష్ణ,

## దళితుల ఆర్థిక పురోభివృద్ధికే దళిత బంధు

అడ్డగూడూరు, అక్టోబర్ 6 : దళితులు ఆర్థికాభివృద్ధి చెందడానికే ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దళిత బంధు పథకం ప్రవేశ పెట్టినట్లు ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో రెండో విడుత దళిత బంధు లబ్ధిదారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎవరికీ కూడా ఒక్క రూపాయి ఇవ్వొద్దన్నారు. మంచి యూనిట్లను ఎంపిక చేసుకోవాలని సూచించారు. మూడోసారి బీఆర్‌ఎస్ అధికారంలో వస్తే రాష్ట్ర వ్యాప్తంగా 17 లక్షల కుటుంబాలకు దళిత బంధు పథకం అందుతదని చెప్పారు. లబ్ధిదారులు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రూ.9.50 లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాల్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, తాసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ చంద్రమౌళి, జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతీఅయోధ్య, సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చౌగోని సత్యం గౌడ్, సర్పంచ్ బాలెంల త్రివేణి, నాయకులు పూలపల్లి జనార్దన్‌రెడ్డి, నాగులపల్లి దేవగిరి, కమ్మంపాటి పరమేశ్, కుకునూరు వెంకట్‌రెడ్డి, బాలెంల అరవింద్ పాల్గొన్నారు.

## కార్పొరేట్ దీటుగా విద్యాబోధన

తిరుమలగిరి, అక్టోబర్ 6 : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కార్పొరేట్‌కు దీటుగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం విద్యను అందిస్తున్నదని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం తిరుమలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో రూ.52 లక్షలతో నిర్మించిన వ్యాపార సముదాయ భవనాలను ఆయన ప్రారంభించారు. అలాగే రూ.98 లక్షలతో మన ఊరు–మన బడి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.12 లక్షలతో చేపట్టిన మండలంలోని రాఘవాపురం ప్రాథమిక పాఠశాల పునః నిర్మాణం గదులను, ప్రహరీ, గేటును, అలాగే జలాల్‌పురం ప్రాథమిక పాఠశాలలో రూ.35 లక్షలతో చేపట్టిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మన ఊరు–మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వం నిధులు కేటాయించి ప్రైవేటు పాఠశాలల కంటే మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో నేడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. సీఎం కేసీఆర్ ప్రతి మండలంలో గురుకుల పాఠశాలలతో పాటు మోడల్ స్కూల్స్, కస్తూర్బా గాంధీ పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులకు సన్నబియ్యంతో పాటు నాణ్యమైన భోజనం, వివిధ రకాల మెనూ అందించడం జరుగుతుందన్నారు. తాజాగా సీఎం కేసీఆర్ విద్యార్థుల కోసం సీఎం అల్పాహారం స్కీమ్ ప్రవేశపెట్టినట్లు తెలిపారు. విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో చదువుకునే విధంగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రజినీ, ఎంపీపీ స్నేహలత, మార్కెట్ చైర్‌పర్సన్ స్రవంతి, మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సతీశ్, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ అశోక్‌రెడ్డి, ఎంఈఓ శాంతయ్య, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరెల పంపిణీ

తిరుమలగిరి, అక్టోబర్ 6 : మండలంలోని కన్నారెడ్డికుంటతండా గ్రామ పంచాయతీలో సర్పంచ్ లకావత్ శ్రీనూనాయక్‌తో కలిసి ఎంపీపీ స్నేహలత మహిళలకు బతుకమ్మ చీరెలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మన బతుకమ్మ సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పింది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జుమ్మిలాల్, కార్యదర్శి సరిత పాల్గొన్నారు.



తిరుమలగిరి : కన్నారెడ్డికుంటతండా పంచాయతీలో బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ స్నేహలత



నాగారం : బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, వైస్ ఎంపీపీ

బిల్లా పుష్పమాల సత్తిరెడ్డి, యారచాల నరసింహారెడ్డి, అశోక్, మార్కెట్ డైరెక్టర్ మంచినీళ్ల మహేందర్, కార్యదర్శులు జంపాల శ్రీనివాస్, కొమ్ము అరుణ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

మద్దిరాల : మండలంలోని గోరెంట్ల, చందుపట్ల, ముకుందాపురం గ్రామాల్లో రైతు బంధు సమితి జిల్లా కో–ఆర్డినేటర్ ఎస్‌ఏ రజాక్ బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరోజ, వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరామ్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచులు దామెర్ల వెంకన్న, కస్తూరి రాణీశ్రీనివాస్‌రెడ్డి, అక్కిరెడ్డి జ్యోతీఉపేందర్‌రెడ్డి, ఎంపీటీసీ శిరంశెట్టి వెంకన్న, బద్దం సంజీవరెడ్డి, జిలకర చంద్రమౌళి పాల్గొన్నారు.

నాగారం : మండలంలోని మాచిరెడ్డిపల్లి, డి.కొత్తపల్లి, మమిడిపల్లి గ్రామాల్లో ఎంపీపీ కూరం మణీవెంకన్న, వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల మహిళలకు చీరెలు పంపిణీ చేశారు. అనంతరం క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గాలి శోభారాణి, సర్పంచులు పసుపులేటి ప్రేమలతాంకట్‌రెడ్డి,



నూతనకల్ : మాచనపల్లిలో బతుకమ్మ చీరెలు పంపిణీ చేసిన సర్పంచ్ అమ్మక్కాభద్రాచలం



మద్దిరాల : గోరెంట్ల గ్రామంలో బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న రైతు బంధు సమితి జిల్లా కో-ఆర్డినేటర్ ఎస్ఏ రజాక్



తుంగతుర్తి : బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ కవితారాములుగౌడ్

తుంగతుర్తి : మండలంలోని గానుగుబండలో మహిళలకు ఎంపీపీ గుండగాని కవితారాములుగౌడ్ చీరెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భీమ్‌సింగ్‌నాయక్, సర్పంచ్ నల్లు రామ్‌చంద్రారెడ్డి, కార్యదర్శి కృష్ణ, దుర్గయ్య, శ్రీహరి, గుండగాని శ్రీను, మల్లయ్య పాల్గొన్నారు.